ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
జోగులాంబ
గద్వాల
శుక్రవారం, 4 ఆగస్టు 2017, పేజీలు:20



అప్పుడు సమైక్య పాలకులు.. ఇప్పుడు టీఆర్‌ఎస్సోళ్లు

- సమాంతర కాల్వలకు నీటి విడుదలపై ఆగ్రహం
- నెట్టెంపాడుకు నీరు వదలండి
- గద్వాల ఎమ్మెల్యే డీకే అరుణ



ఇరిగేషన్ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే


7

ఇక 2 రోజులకే..



నారాయణపూర్ ప్రాజెక్టు ఇది.. ఒక్క గేట్ కూడా తెరవని దృశ్యం

జూరాల ప్రాజెక్టు అడుగంటుతోంది. నారాయణపూర్ నుంచి నీటి చేరికలు లేకపోవడంతో నీటి మట్టం అట్టడుగుకు చేరుకున్నది. ఆల్మట్టి, నారాయణపూర్ నుంచి భారీగా నీరు వస్తుందని ఆశించినా ఆ మేరకు వరద ప్రవాహం లేకపోవడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. బుధవారం 4,500 క్యూసెక్కుల నీరు జూరాలకు చేరితే గురువారం 3,000 వేలకు పడిపోయింది. దీంతో 9.657 టీఎంసీల సామర్థ్యం ఉన్న జూరాల ప్రాజెక్టు నేడు కేవలం 5.516 టీఎంసీలకు చేరుకున్నది. రేపటి వరకు 1.809 టీఎంసీల నీరు మాత్రమే వదలడానికి వీలుగా ఉన్నది. పై నుంచి నీరు రాకుంటే ఎల్లుండి నుంచి జూరాల నుంచి నీటిని దాదాపుగా నిలిపి వేసే అవకాశం ఉంది. దీంతో ఎంతో ఆశగా ఉన్న రైతుల నుంచి నిరాశ నిస్పృహలు వ్యక్తమవుతున్నాయి.




నీటి మట్టం తగిపోయిన ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు

3లో

- తగ్గిపోతున్న జూరాల నీటి మట్టం
- ప్రస్తుతం ప్రాజెక్టులో ఉన్నది 1.809 టీఎంసీలు
- నారాయణపూర్ నుంచి కనిపించని వరద
- ఇన్‌ఫ్లో లేకుండానే సమాంతర కాల్వకు విడుదలపై అభ్యంతరాలు

నమ్మక ద్రోహి కేసీఆర్

పీసీసీ ఉపాధ్యక్షుడు, అధికార ప్రతినిధి మల్లు రవి



మాట్లాడుతున్న రవి

జల్సాలకు అలవాటు పడి..

- ముఠాగా ఏర్పడి ద్విచక్ర వాహనాల చోరీ
- ఇద్దరు బాలురను రిమాండ్‌కు తరలింపు
- కర్నూలులోనూ పలు దొంగతనాలు
- వివరాలు వెల్లడించిన పోలీసులు

జల్సాలకు అలవాటు పడిన పలువురు బాలురు దొంగతనాలకు పాల్పడుతున్నారు. వీరు తరచూ గద్వాలతోపాటు కర్నూలు నగరంలో కూడా బైక్‌లను అపహరించుకుపోయేవారు. ఎట్టకేలకు పోలీసులు వీరిని పట్టుకొని రిమాండ్‌కు తరలించారు.

9

మొక్కలను సంరక్షించాలి

- కలెక్టర్ రజత్ కుమార్‌షైనీ
- మల్దకల్‌లో హరిహారం



మాట్లాడుతున్న కలెక్టర్ రజత్ కుమార్‌షైనీ

ఉన్నత శిఖరాలు చేరుకోవాలి

బీసీ కమిషన్ సభ్యుడు ఆంజనేయగౌడ్

20

అటకెక్కిన కంప్యూటర్ విద్య

- పాఠశాలల్లో నిరుపయోగంగా కంప్యూటర్లు

5

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

గ్రంథాలయ అభివృద్ధికి చర్యలు

● శ్రీకాంత్ , లైబ్రేరియన్ , గట్టు



గట్టు : మండల కేంద్రం లోని గ్రంథాలయాన్ని పాఠకులకు అందుబాటులో ఉంచాం. పాఠకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు సైతం చేశాం. ప్రభుత్వ నిధులే కాకుండా దాతల సహకారాలతో గ్రంథాలయాన్ని అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని గట్టు గ్రంథాలయ అధికారి శ్రీకాంత్ తెలిపారు. మండల కేంద్రంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా గ్రంథాలయాలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చొరవ చూపాలని ఆయన కోరారు. ఆయన్ను ఆంధ్రజ్యోతి గురువారం ఇంటర్వ్యూ చేయగా పలు విషయాలు వెల్లడించారు.

గట్టు గ్రంథాలయంలో ఏయే పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి?

అన్ని వర్గాల వారికి అవసరమైన మేధా సంపత్తిని అందించే పుస్తకాలు గట్టు గ్రంథాలయంలో ఉన్నాయి. మొత్తం 4,530 పుస్తకాలు ఉన్నాయి. ఇందులో తెలుగు 2,150, హిందీ 53, ఇంగ్లిష్ 153, ఉర్దూ 28, ఇతర పుస్తకాలు 800వరకు ఉన్నాయి.

గ్రంథాలయానికి పాఠకులు నిత్యం వస్తారా ?

ప్రతిరోజూ ఉదయం గట్టు గ్రామప్రజలే కాక వివిధ గ్రామాల నుంచి సైతం గ్రంథాలయానికి పాఠకులు వచ్చి దినపత్రికలు, ఇతర పుస్తకాలు చదివి వెళ్తుంటారు.

గ్రంథాలయ ఉద్యోగులకు వేతనాలు సక్రమంగా అందుతున్నాయా?

నెలనెలా చెల్లింపులు చేయడం లేదు. మూడు నెలలకోసారి మా వేతనాలు వస్తున్నాయి. ప్రభుత్వం నెలనెలా వేతనాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలి.

గ్రంథాలయాల నిర్వహణలో ఇంకా మార్పులు ఏమైనా చేపట్టారా ?

గ్రంథాలయాలను విస్తరించాల్సిన అవసరం ఉన్నది. పట్టణంతో పాటు మండల కేంద్రంలో ఉన్నాయి. గ్రామీణ స్థాయిలో కూడా ప్రజలకు అందుబాటులో గ్రంథాలయాలు ఉండే విధంగా గ్రామానికి ఒక గ్రంథాలయం ఏర్పాటు చేయాలి.

గట్టు గ్రంథాలయానికి వచ్చే పాఠకులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారా ?

గట్టు గ్రంథాలయానికి వచ్చే పాఠకులందరికీ అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం. అదే విధంగా వారికి కావాల్సిన పుస్తకాలు కూడా అందుబాటులో ఉంచుతున్నాం. పాఠకులకు ఎలాంటి లోటు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం.

'అసహనంతోనే అనుచిత వ్యాఖ్యలు'

గద్వాల టౌన్ : హామీల అమలు కోసం వివిధ వర్గాలతో కలిసి కమ్యూనిస్టులు చేస్తున్న పోరాటాలతో వణుకు పుట్టినందుకే సీఎం కేసీఆర్ అక్కసు వెల్లగక్కుతూ కమ్యూనిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేశారని సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి గురువారం ఒక ప్రకటనలో అన్నారు. దళితులకు మూడేకరాల భూమి, డబుల్ బెడ్ రూం ఇళ్లు, స్థానిక సంస్థల్లో కార్మికుల జీతాల పెంపు, కాంట్రాక్టు కార్మకుల క్రమబద్ధీకరణ హామీలను కలలుగా మిగిల్చిన సీఎంకు కమ్యూనిస్టులను విమర్శించే అ ర్హత లేదన్నారు. అనాలోచితంగా ప్రభుత్వం జారీ చేస్తున్న జీఓలు న్యాయస్థానాలలో నిలిచిపోతుడంతో సీఎంలో అభద్ర భావం పెరుగుతోందన్నారు. దీనివల్లే ప్రతిపక్షాలపై అ ర్థం లేని ఆ రోపణలు చేస్తున్నారన్నారు. అడక్కుండానే అంగన్‌వాడీలు, ఆ శలకు జీతాలు పెంచానని చెప్పడం సీఎం స్థాయికి తగదన్నారు. అంగన్‌వాడీలు, ఆశలు దీర్ఘకాలం పాటు ధర్నాలు చేయగా అ ర్ధరాత్రి వేళ మహిళలని కూడా చూడకుండా అ రెస్టులుచేయించిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. టీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం నేర్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. తమ పార్టీ చేపట్టిన పాద యాత్రతో ప్రభుత్వం బండారం బయటపడి ప్రజల నుంచి నిరసలు వినిపిస్తున్నందు వల్లే సీఎం అసహనానికి గురవుతున్నారని ఆయ న ఎద్దేవా చేశారు.

మల్బరీ సాగుతో.. లాభాలు బాగు



● పట్టు పురుగుల పెంపకంపై రైతుల ఆసక్తి
● సంప్రదాయపంటల కంటే మల్బరీ సాగు మేలంటున్నవైనం
● ప్రభుత్వం ప్రోత్సహిస్తే మరింత మంది దృష్టి పెట్టే అవకాశం



మాచర్లలో మురళీగౌడ్ సాగు చేసిన మల్బరీ తోట

గట్టు: ఆరుగాలం శ్రమించి పండించిన సంప్రదాయ పంటలు నష్టాలు తెచ్చిపెడుతుండడంతో మండలంలోని చాలా మంది రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు ఆసక్తి కనబరుస్తున్నారు. ఈ క్రమంలో పండ్లతోటలు, పట్టుపురుగుల పెంపకం వంటి వాటిపై ఇప్పుడిప్పుడే దృష్టి సారిస్తున్నారు. ప్రధానంగా మల్బరీ సాగుచేసి పట్టుగూళ్ల పెంపకంపై అధికంగా ఆసక్తి కనబరుస్తున్నారు.

మల్బరీ సాగుతో లాభాలు అధికంగా ఉంటాయని, సాగును ఎంతో ఓపికతో చేపట్టాలని ఆ సాగు చేపట్టిన మాచర్లకు చెందిన పలువురు రైతులు పేర్కొంటున్నారు. మామూలుగా చేపట్టే సాంప్రదాయ పంటలు వర్షాభావంతో ఎండిపోవడం వల్లనో.. ఒకవేళ పండినా మార్కెట్‌లో గిట్టుబాటు ధర లేకపోవడం వల్లనో ప్రతిసారీ నష్టాలు సంభవిస్తున్నాయని, దీంతో ప్రత్యామ్నాయంగా మల్బరీ సాగువైపు దృష్టి పెట్టామని అంటున్నారు. ప్రస్తుతం మల్బరీకి ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహం ఏమాత్రం సరిపోవడం లేదని, ఇతర పంటలకు ఇచ్చిన విధంగా 50శాతం సబ్సిడీ పట్టుపురుగుల పెంపకానికి ప్రకటిస్తే పట్టుసాగులో రైతులు సత్తా కనబరుస్తారని చెబుతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న రాయితీ ఏ మూలకు రైతులకు సరిపోవడం లేదని అంటున్నారు.

పట్టుపురుగుల సాగు విధానం ఇలా..

మల్బరీ మొక్కలు ఎకరానికి 5200 అవసరమవుతాయి. వీటిని ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం, మడకశిర తదితర ప్రాంతాల నుంచి తీసుకొస్తారు. ఈ మొక్క ఒక్కొక్కటి రూ.4లు పడుతుంది. తెచ్చిన అనంతరం పొలాల్లో నాటుతారు. 6నెలల నుంచి మొక్క పెరుగుదల మొదలవుతుంది. ఆతర్వాత పట్టుగూళ్లకు మేత వేసేందుకు తోట సిద్ధమవుతుంది. ప్రధానంగా ఈ పంటసాగుకు షెడ్లు అవసరమవుతాయి. మల్బరీ తోటకు నీరు కూడా వారానికి రెండు తడులు తడిపితే సరిపోతుందని మల్బరీ రైతులు పేర్కొంటున్నారు. మల్బరీ మేత దశకు వచ్చేసరికి ఎకరాకు 200నుంచి 250 పట్టుపురుగుల గుడ్లను తెస్తారు. షెడ్లలో ఏర్పాటు చేసిన సెల్ఫ్‌లలో వాటిని వేసి ఉదయం, సాయంత్రం రెండు పూటలా మల్బరీ ఆకులను మేతగా వేస్తారు.



పట్టుపురుగుల కోసం వేసిన షెడ్డు, (ఇన్ సెట్లో) మల్బరీ ఆకును తింటున్న పట్టు పురుగులు

20రోజుల్లో పట్టుపురుగులు గూళ్లు అల్లుతాయి. 15రోజులు ఆకును తినడం, తర్వాత ఐదురోజులు గూళ్లు తీయడం, రెండు రోజుల్లో పట్టు గూళ్లను మార్కెట్‌కు తరలించడం జరుగుతుంది. ఒక ఎకరానికి 200 నుంచి 250 పట్టుగూళ్లు వస్తాయి. వీటిని మార్కెట్‌కు తరలించి విక్రయిస్తే ఒక కిలోకు రూ.350నుంచి రూ.450వరకు ధర వస్తుంది. దీంతో ఎకరాకు ఒక కోతకు పెట్టిన పెట్టుబడి పోను ఆదాయం రూ.40వేల నుంచి రూ.50వేల వరకు ఉంటుంది. ఇలా ఆరు కోతలకు సంవత్సరానికి దాదాపు రూ.3లక్షల ఆదాయం వస్తుందని రైతులు పేర్కొంటున్నారు. మల్బరీసాగుకు ఎలాంటి రసాయనిక ఎరువులు అక్కర్లేదని, సేంద్రియ ఎరువులతోనే సాగుచేయవచ్చని వారు చెబుతున్నారు.

పట్టు రైతులకు 50శాతం సబ్సిడీ ఇవ్వాలి..

ప్రభుత్వం పట్టు రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉంది. ఇతర పంటల మాదిరిగా మల్బరీ సాగుకు సబ్సిడీలను 50శాతం ఇవ్వాలి. నేను 4ఎకరాల్లో గత మూడేళ్లుగా మల్బరీ సాగుచేస్తూ లాభాలు ఆర్జిస్తున్నా. ఈసంవత్సరం ఇంకా మరో ఆరుఎకరాల్లో మల్బరీ సాగుచేయడానికి ప్రయత్నాలు చేస్తున్నా. ప్రభుత్వం పట్టు రైతులకు రాయితీలు ప్రకటిస్తే ఇంకా మరికొంత మంది రైతులు ముందుకు వస్తారు.

-మురళీగౌడ్, పట్టు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు, మాచర్ల

ప్రభుత్వం ప్రోత్సహించాలి ..

మల్బరీ సాగు చేస్తూ పట్టు పురుగులు పెంచుతున్న రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి. సాంప్రదాయ పంటలు వదలి, మల్బరీ సాగు చేసి పట్టు పురుగుల పెంపకంపై ఈ సంవత్సరం నేను దృష్టి సారించాను. ఉపాధి పనుల కింద మల్బరీసాగు రైతులకు కూలీల చెల్లింపులు కూడా ఆలస్యమవుతున్నాయి. అలా కాకుండా క్రమం తప్పకుండా చెల్లింపులు చేసి మల్బరీ రైతులను ప్రభుత్వం ప్రోత్సహించాలి.

- భీమేష్, రైతు, మాచర్ల

మహిమాన్వితుడు మాచర్ల చెన్నకేశవ స్వామి

ఆధ్యాత్మికం

గట్టు : భక్తుల కోరికలు తీర్చుతూ మహిమాన్వితుడిగా వెలుగొందుతూ పూజలందుకుంటున్నాడు మండలంలోని మాచర్ల చెన్నకేశవుడు. మాచర్ల గ్రామ చెరువు గట్టు సమీపంలో వెలసిన స్వామి ఆలయానికి వందల ఏళ్ల చరిత్ర ఉంది. విజయనగర రాజుల కాలంలో ఈ ఆలయాన్ని నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది. ఈ ఆలయాన్ని గ్రామ భక్తులు దినదినాభివృద్ధి చేస్తూ స్వామి వారికి ధూప దీప నైవేద్యాలు సమర్పిస్తున్నారు. ఈస్వామిని కొలిచిన వారికి కోరికలు తీరుతాయని భక్తుల విశ్వాసం. ప్రతి సంవత్సరం ఈస్వామి వారికి జాతర ఉత్సవాలు నంగా నిర్వహిస్తారు. అదే విధంగా ప్రతి శనివారం అభిషేకపూజలతోపాటు ప్రతి



స్వామి వారికి పూజలు చేస్తున్న అర్చకుడు

అమావాస్యకు స్థానికులే కాక చుట్టూ ప్రక్కల ప్రజలు పెద్దఎత్తున విచ్చేసి స్వామి వారిని దర్శించుకుని దేవాలయ ఆవరణలో జరిగే అన్నదానంలో పాల్గొంటారని ఆలయ పూజారి ఆంజనేయులు తెలిపారు.

ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్ట్
ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

లీడర్ వాయిస్



గట్టు : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల్లో పని చేస్తున్న ఉద్యోగులను ఇతర శాఖల్లో రెగ్యులరైజ్ చేసిన విధంగానే మమ్మల్ని కూడా రెగ్యులరైజ్ చేయాల్సిన ఆవశ్యకత ఉందని తెలంగాణ సాంఘికసంక్షేమ గురుకుల విద్యాలయ ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలాది పరశురాం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక సంవత్సరాల నుంచి చాలీచాలని వేతనాలతో గురుకులాల్లో విధులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. గురుకులాల పనివేళలకు అనుగుణంగా 24గంటల పాటు నాన్‌టీచింగ్‌గా పని చేస్తున్నామన్నారు. సెలవుదినాల్లో కూడా పేదవిద్యార్థులకు తోడ్పాటు అందించాలన్న ఉద్దేశ్యంతో సేవలందిస్తున్నామన్నారు. మా సేవలను ప్రభుత్వం గుర్తిస్తుందన్న ఆశతో ఉన్నామన్నారు. విద్యుత్ శాఖలో ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసిన విధంగా మమ్మల్ని చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎందరో ఉద్యోగులు చాలీచాలని జీతాలతో ఎన్నో కష్టాలు అనుభవిస్తూ విధులు నిర్వహిస్తున్నామన్నారు. సీఎం మాపై దయ వుంచి మా జీవితాల్లో వెలుగులు నింపాలని విజ్ఞప్తి చేశారు.

విద్యాభివృద్ధికి తోడ్పాటునందిస్తాం

అయిజ: విద్యాబివృద్ధికి చేయూత అందిస్తామని అలంపూర్ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ అన్నారు. మండలంలోని చిన్న తాండ్రపాడు గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు క్రీడల టీ షర్టులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్య అథితిగా హాజరై పంపిణీ చేశారు. దాదాపు 330 మంది విద్యార్థులకు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్నత భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని సూచించారు. విద్యాపరంగా తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం తరగతి గదులకు 10 ఫ్యాన్లు, క్రీడల పరికరాలకు రూ. 10 వేలను ఆయన అందించారు. అలాగే ప్రహరీ, అదనపు గదుల నిర్మాణం, ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు తోడ్పాటనందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తిర్మల్‌రెడ్డి, నాయకులు జానయ్య, లాల్‌గౌడ్, జయంతి బాబురావు, తిప్పన్న, రాజు, ఫిరోజ్, నారాయణగౌడ్, గాల్ రెడ్డి, పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు టీ షర్టులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

ఇక రెండు రోజులకే..

- తగ్గిపోతున్న జూరాల నీటి మట్టం
- ప్రస్తుతం ప్రాజెక్టులో ఉన్నది 1.809 టీఎంసీలు
- నారాయణపూర్ నుంచి కనిపించని వరద
- ఇన్‌ఫ్లో లేకుండానే సమాంతర కాల్వకు నీటి విడుదలపై అభ్యంతరాలు



అడుగంటిన జూరాల ప్రాజెక్టు

(ఆంధ్రజ్యోతి, గద్వాల): జూరాలకు ఇన్‌ఫ్లో లేక పోవడం, ఉన్న నీటిని లెక్కకు మించి వదలడంతో ఆయకట్టు రైతులు భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ఆల్మట్టి, నారాయణపూర్ నుంచి భారీగా నీరు వస్తుందని ఆశించినా ఆ మేరకు నీటి చేరికలు లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. నారాయణపూర్ నుంచి జల విద్యుత్తు కోసం విడుదల చేస్తున్న ఆరు వేల క్యూసెక్కుల నీటిలో మూడు క్యూసెక్కులు కూడా దిగువకు రావడం లేదు. దీనికితోడు ప్రాజెక్టుకు ఆనుకొని ఉన్న నెట్టెంపాడుకు రెండు పంపుల ద్వారా నీటిని నింపాల్సిన ఇరిగేషన్ అధికారులు ఒకే పంపు ద్వారా పంపిస్తున్నారు. మరో వైపు ఎలాంటి అవసరం లేని సమాంతర కాల్వకు, భీమాకు నీరు వదలడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.

నెట్టెంపాడుకు నిల్..

మంత్రుల ప్రాంతానికి ఫుల్

అధికారంలో ఉంటే ఏదైనా చేసుకోవచ్చన్నట్టు మంత్రులు వ్యవహరిస్తున్నారు. జూరాల నీటిని ఇష్టం వచ్చినట్టుగా తరలించుకుపోతున్నారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి కోయిల్ సాగర్‌కు నీటిని మళ్లించుకుపోగా.. కేసీఆర్, హరీష్‌రావు చెప్పారంటూ ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి.. జిల్లా ఇన్‌చార్జి మంత్రి ముసుగులో జూపల్లి కృష్ణారావు సమాంతర కాల్వకు, భీమా-1,2లకు నీటిని తీసుక వెళ్తున్నారు. దీంతో 9.657 టీఎంసీల సామర్థ్యం ఉన్న జూరాల ప్రాజెక్టు నేడు కేవలం 5.516 టీఎంసీలకు చేరుకుంది. రేపటి వరకు 1.809 టీఎంసీల నీరు మాత్రమే వదలడానికి వీలుగా ఉంది. పై నుంచి నీరు రాకుంటే ఎల్లుండి నుంచి జూరాల నుంచి నీటిని నిలిపి వేసే అవకాశం ఉంది.

నెట్టెంపాడుకు అన్యాయం..

జూరాల నుంచి కుడి కాల్వకు 35 వేల ఆయకట్టు ఉంది. నెట్టెంపాడు నిండితే రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉంది. తొలుతగా నెట్టెంపాడుకు నీటిని వదిలే సంస్కృతికి మంత్రులు తిలోదకాలు ఇచ్చి జల దోపిడీకి పాల్పడుతున్నారు. సమాంతర కాల్వకు 11 వందల క్యూసెక్కుల నీటిని తీసుక వెళ్లడానికి ఎలాంటి అనుమతులు లేకున్నా కొందరు పెద్దలు అధికారులపై ఒత్తిడి తీసుక వచ్చి తరలించుకుపోతున్నారు.

● ఆల్మట్టి, నారాయణపూర్‌కు పెద్ద ఎత్తున వరద వస్తున్నా కర్ణాటక ప్రభుత్వం జూరాలకు నీటిని విడుదల చేయడం లేదు. ప్రాజెక్టులు నిండిన అనంతరం నీటిని కాల్వల ద్వారా మళ్లించుకుంటూ రిజర్వాయర్లు నింపుకుంటున్నారు. నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి జల విద్యుత్తుకు రోజుకు ఆరు వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ఈ నీరు కూడా జూరాలకు రావడం లేదు. బుధవారం 4,500 క్యూసెక్కుల నీరు జూరాలకు చేరితే గురువారం 3,000 వేలకు పడిపోయింది. నారాయణపూర్‌కు జూరాలకు మధ్య గూగుల్ బ్యారేజీ నుంచి నీటిని చెరువులకు తరలించుకుంటున్నారు. దీంతో జూరాలకు ఆశించిన స్థాయిలో ఇన్‌ఫ్లో రావడం లేదు. దీనికి తోడు నారాయణపూర్ నుంచి నీటిని విడుదల చేస్తామని చెపుతున్న అధికారులు చుక్క నీరు కూడా ఇవ్వడం లేదు. దీంతో జూరాల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది.



-నిండు కుండను తలపిస్తున్న నారాయణపూర్ ప్రాజెక్టు



పూర్తి నీటి మట్టానికి చేరుకున్న నారాయణపూర్ ప్రాజెక్టు



పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.

బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.

పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

– మేనేజర్

రుబెల్లా టీకాపై అవగాహన

మానవపాడు : ప్రపంచ ఆరోగ్య సంస్థ నూతనంగా ప్రవేశపెట్టిన మజిల్స్ రుబెల్లా టీకాపై విస్తృతంగా ప్రచారం చేపట్టినట్లు మండలకేంద్రం పీహెచ్ సీ వైద్యుడు రాజు తెలిపారు. ఈ సందర్భంగా తమ సిబ్బందితో కలసి మండలంలోని గ్రామాల్లో గల పాఠశాలల్లో విద్యార్థులకు ఈ టీకాపై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో గురువారం మండలంలోని చెన్నిపాడు గ్రామంలోని జిల్లా ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఈ వాక్సిన్‌పై ఆవగాహన కల్పించారు. 9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు వయసున్న పిల్లలకు తప్పని సరిగా ఈ వ్యాక్సిన్ వేయనున్నట్లు చెప్పారు. దీర్ఘకాలిక రోగాలున్నవారికి ఈ వ్యాక్సిన్ వేయరాదన్నారు. ఈ నెల 17 న వ్యాక్సిన్ వేయడాన్ని లాంఛనంగా ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఆ రోజు నుండి 5 వారాలపాటు అర్హులైన పిల్లలకు వాక్సిన్ వేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం వెంకటేశ్వర్లు, హెల్త్ సూపర్‌వైజర్ చంద్రన్న, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

కేసీఆర్ కిట్ పంపిణీ

మానవపాడు : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రేష్మ అనే శిశుమాతకు వైద్యుడు రాజు కేసీఆర్ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పు అయిన ప్రతి మహిళకు 35 వస్తువులతో కూడిన ఒక కిట్‌ను ప్రభుత్వ అందజేస్తోందని తెలిపారు. ఈ కిట్ బిడ్డకు తల్లికి ఎంతగానో ఉపయెగపడుతుందన్నారు. ప్రైవేటు ఆసుపత్రులలో కాన్పు అయిన వారికి ఈ పథకం వర్తించదని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిబ్బంది చంద్రన్న, రోజారాణి తదతరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ సమాజాన్ని నిర్మించాలి

● జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ ఆదినారాయణ



మాట్లాడుతున్న ప్రొఫెసర్ ఆదినారాయణ

అమ్రాబాద్: మారుతున్న సమాజంలో విద్యార్థులు మరింత మార్పుకు సిద్ధంగా ఉండాలని, మూఢనమ్మకాలు నమ్మకుండా శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం కృషి చేద్దామని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ ఆదినారాయణ అన్నారు. ఆయన గురువారం అమ్రాబాద్ మండలంలోని మన్ననూర్ పీటీజీ గురుకుల విద్యాలయంలో మూఢనమ్మకాలపై సైన్స్ టెక్నాలజి, హిప్నాటిజం, మంత్రా లు, చేత బడుల విషయాలపై విద్యార్థులను 4 విభాగాలుగా ఏర్పాటు చేసి వివిధ రంగాల్లో వారికి అవగాహన కల్పించారు. మారుతున్న సమాజంలో మానవుడు అంతరిక్షానికి వెళ్లనా చేతబడి అనే అంశాలపై గ్రామాల్లో అనేక ఆగడాలు ఎదురవుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 5 జిల్లాలో విద్యార్థులకు ఈ అవకాశాన్ని ఏర్పాటు చేయాలని కోరిందన్నారు. అందులో భాగంగానే మన్ననూర్ పీటీజీ విద్యాలయంలో చెంచు విద్యార్థులు ఉంటారనే ఉద్దేశ్యంతో సైన్స్ టెక్నాలజీ మారుతున్న మార్పులపై, మూఢనమ్మకాలపై రెండు రోజుల పాటు విద్యార్థులకు అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. సమావేశానికి స్థానిక సర్పంచ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక నాయకుడు బలరాం, ప్రొఫెసర్ నాయుడు, మనోహర్, రామకృష్ణ పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి అరెస్ట్ అప్రజాస్వామికం

● టీఎన్ఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కిషోర్‌కుమార్

వనపర్తి పురపాలకం: విద్యార్థి ప్రజాసమస్యలపై ఉద్యమిస్తున్న టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని టీఎన్ఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కిషోర్ రెడ్డి మండిపడ్డారు. గురువారం పట్టణంలోని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోమవారం నాంపల్లి ఎక్సైజ్‌కార్యాలయం ముందు నిరసన తెలియడానికి శాంతియుతంగా వెళ్తున్న రేవంత్‌రెడ్డిని, పోలిటీబ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డిలను అక్రమంగా అరెస్టు చేయడం తెలంగాణలో రాచరికపాలనకు నిదర్శనమని విమర్శించారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా మారుస్తానన్న కేసీఆర్ డ్రగ్స్ తెలంగాణగా మార్చుతున్నాడన్నారు. ఈ డ్రగ్స్ మాఫియాలో ఎంతో మంది విద్యార్థులు బలికావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి రవిప్రసాద్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెంకటేష్, నాయకులు రాజు, ఖలీల్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు పార్టీ అండ

● మాజీ ఎంపీ మందా జగన్నాథం



బాధితురాలికి చెక్కు అందజేస్తున్న నాయకులు

ఉండవల్లి: టీఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ అధిష్టానం ఎప్పుడు అండగా ఉంటుందని మాజీ ఎంపీ మందాజగన్నాథం అన్నారు. మండలంలోని కంచుపాడు గ్రామంలో తెరాస కార్యకర్త లోకేష్‌నాయుడు గత కొంతకాలం క్రితం మృతి చెందడంతో గురువారం ఆయన భార్య సుమిత్రకు పార్టీ అధిష్టానం నుంచి రూ.2,00,000 చెక్కును అందజేయడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మాజీ ఎంపీ మందా జగన్నాథం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు అధిష్టానం అండగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వం చేపట్టే పథకాలు ప్రజల్లోకి తీసుకుపోవాలని కార్యకర్తలకు సూచించారు. తెరాస కార్యకర్త లోకేష్ నాయుడు మృతి చెందడంతో అధిష్టానం రూ.2లక్షల ఆర్థిక సహాయం అందజేసిందని అన్నారు. కార్యక్రమంలో అలంపూర్ టీఆర్ఎస్ ఇన్‌చార్జీ మందా శ్రీనాథ్, మార్కెట్‌యార్డు చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు

ప్రాజెక్టుల పేరుతో మా ప్రాంతాన్ని ఎడారిగా మార్చొద్దు

● విఘ్నేష్‌పూర్ గ్రామస్థుల ఆందోళన

ఉప్పునుంతల: నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఉప్పునుంతల, వంగూరు పరివాహక ప్రాంతాల్లోని డిండి ప్రాజెక్టు దుందుభీ నది నుంచి పాలమూర్ రంగారెడ్డి ప్రాజెక్టుకు ఇసుకను తరలిస్తూ మా ప్రాంతాన్ని ఎడారి చేయొద్దని వంగూరు మండలంలోని విఘ్నేష్‌పూర్ గ్రామస్థులు గురువారం ఇసుకను తరలిస్తున్న లారీలను అడ్డుకుని ఆందోళనకు దిగారు. గత 2-3 సంవత్సరాల నుంచి వర్షాభావ పరిస్థితులు అనుకూలించక కుదేలవుతున్న అన్నదాతలు రెండు మూడేళ్ల నుంచి దుందుభీలోని ఇసుక మేటల నీటి ఆధారంగా వ్యవసాయం కొనసాగిస్తుండగా ఈ సంవత్సరం జూన్ నుంచి పాలమూర్ రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న సింగరాజుపల్లి, మర్రిగూడెంలలో రిజర్వాయర్లకు నల్లగొండ జిల్లా కలెక్టర్ నుంచి ఇసుక అనుమతులు పొంది ప్రతి రోజు టన్నుల కొద్దీ ఇసుక రవాణా చేస్తుండడంతో ఈ ప్రాంతంలోని భూగర్భ జలాలు అడుగంటి పోయి బోర్లు చుక్క నీరు లేకుండా ఎండుతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇసుకను తరలిస్తున్న క్వారీల వద్ద విఘ్నేష్‌పూర్ గ్రామస్థులు బుధవారం రాత్రి నుంచి లారీలను అడ్డుకుంటే గురువారం ఉదయం కాంట్రాక్టర్ నల్గొండ జిల్లా డిండి పోలీసులతో భయభ్రాంతులకు గురి చేయిస్తున్నాడని వారు వాపోయారు. నిబంధనలను ఉల్లఘించి 20 ఫీట్ల లోతు వరకు తవ్వి ఇసుకను తరలిస్తుండడంతో సాగునీరే కాకుండా రాబోయే రోజుల్లో తాగునీటికి కూడా ఇబ్బంది ఏర్పడుతుం దని గ్రామస్థులు ఆందోళన చెందు తున్నారు.



లారీలను నిలిపివేసిన విఘ్నేష్‌పూర్ గ్రామస్థులు

తరలింపు నిలిపివేయాలని ఉప తహసీల్దార్‌కు వినతి

ఇసుక తరలింపును నిలిపి వేయాలని స్థానిక ఉప తహసీల్దార్ శ్రీనివాసులుకు విఘ్నేష్‌పూర్ గ్రామస్థులు రమేష్, జంగయ్య, సత్యనారాయణ, బక్కయ్య, బచ్చయ్య, చంద్రయ్య, శ్రీశైలంలు గురువారం వినతి పత్రం అందజేశారు.

ఇసుక లారీలను అడ్డుకున్న రైతులు

వంగూరు: డిండిచింతపల్లి దుందిభి వాగు నుంచి ఇసుకను తరలిస్తున్న లారీలను బుధవారం మండల పరిధిలోని చాకలిగుడిసెల రైతులు అడ్డుకున్నారు. లారీలు భారీగా నిలిచి పోవడంతో పోలీస్‌లు సంఘటన స్థలానికి చేరుకున్నారు. సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణాలకు ఇసుక భారిగా తరలించుకుపోవడంతో భూగర్భజలాలు అడుగంటి పోయి డిండీ నది పరివాహక ప్రాంతం అంతా ఎడారిగా మారే అవకాశం ఉందని రైతులు పోలీస్‌ల ముందు వాపోయారు. వెంటనే ఇసుక అనుమతులను రద్దు చేసి వాగులో ఇసుక తవ్వకాలను నిలిపి వేయాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

వసతి గృహ విద్యార్థులకు పౌష్ఠికాహారం అందించాలి

● రాష్ట్ర వసతి గృహాల ప్రణాళిక పాలనాధికారి ప్రత్యూష

అమ్రాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం వారికి ప్రత్యేక మెనూ తయారు చేసిందని తెలిపారు. ఆ మెనూను పాటించని వసతి గృహాల అధికారులపై చర్యలు తప్పవని రాష్ట్ర వసతి గృహాల ప్రణాళిక పాలన అధికారి ప్రత్యూష అన్నారు. గురువారం ఐటీడీఏ, మాడా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం చేయూతనిస్తుందని వివరించారు. వసతి గృహాలకు డబుల్ బెడ్లు మంజూరు అయ్యాయని, త్వరలో పంపిణీ చేస్తామని ఆమె పేర్కొన్నారు. వసతి గృహాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన మెనూ సక్రమంగా పాటించడం లేదనే ఆదేశాలు అందాయని, అందులో భాగంగానే అమ్రాబాద్ మండలంలోని జంగంరెడ్డిపల్లి, మన్ననూర్ తదితర హాస్టళ్లను పరిశీలించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు వారంలో ఒక సారి మటన్, రెండు సార్లు చికెన్ అందే విధంగా చూసుకోవాల్సిన బాధ్యత వార్డెన్‌లపై ఉందని గుర్తు చేశారు. రాష్ట్రంలోని వసతిగృహాల్లో ఎలాంటి సమస్యలున్నాయనే అంశంపై పరిశీలన కొనసాగుతుందన్నారు. వసతీగృహాల్లోని సమస్యలు పరిష్కరించేందుకు ఆయా శాఖలతో ప్రణాళికలు తీసుకొని తమకు అందజేసినట్లైతే సమస్యలు లేకుండా కృషి చేస్తామన్నారు. ఎస్టీ వసతిగృహ అధికారులు తప్పులు చేయకుండా ఒక యాప్‌ను తయారు చేశామని, ఆ యాప్‌తో వారికిచ్చిన టాబ్‌లో సందేశాలు తెలుసుకోవడానికి మంచి మార్గమని తెలిపారు. ఆ యాప్ విద్యాలయాల్లో ఉన్నప్పుడే పనిచేస్తుందన్నారు. వార్డెన్‌లను అడిగి విద్యార్థుల బాగోగుల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీటీడీఓ మంగ్యానాయక్, మాడా డీటీ జాఫర్, నాగరాజు, అంజనేయులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న అధికారి ప్రత్యూష

కేసీఆర్ గాలి మాటలు మానుకోవాలి

● దళితులను చిన్న చూపు చూస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వం

● మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్

కల్వకుర్తి అర్బన్: సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాబట్టే మీ ఆటలు సాగుతున్నాయని, సీఎం కేసీఆర్ ఇప్పటికైన గాలి మాటలు మానుకోవాలని మాజీ మంత్రి, చిత్తరంజన్‌దాస్ పేర్కొన్నారు. దేశంలో సంక్షేమ పథకాలు అమలు చేసింది కాంగ్రెస్ పార్టీయేనని, 60ఏళ్ల తెలంగాణ పోరాటాన్ని గుర్తించింది కాంగ్రెస్ పార్టీయేనని ఆయన తెలిపారు. సోనియాగాంధీ తెలంగాణ ఇవ్వకపోతే టీఆర్ఎస్ ఉద్యమ నేత కేసీఆర్ అడ్రస్ ఎక్కడుండునో గుర్తించాలన్నారు. కల్వకుర్తి పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే, డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణతో కలిసి చిత్తరంజన్‌దాస్ విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో జూరాల, నెట్టెంపాడు, కల్వకుర్తి చేపట్టింది కాంగ్రెస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని దాదాపు 80శాతం పూర్తి చేశారని, మిగిలిన 20శాతం పూర్తి చేయడానికి తెలంగాణ ప్రభుత్వానికి మూడేళ్లు పట్టిందని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో మంత్రిగా ఉన్న జూపల్లి కృష్ణారావు కేఎల్ఐ ఎపిసోడ్‌కు బాధ్యుడని విమర్శించారు. సామాజిక తెలంగాణకు న్యాయం చేస్తే.. జేఏసీ చైర్మన్ కోదండరాం, ప్రజా గాయకుడు గద్దర్‌లు మీ విధానాన్ని ఎందుకు ప్రశ్నిస్తారని నిలదీశారు. రాష్ట్రంలో పాలన గాడి తప్పిందని, కేసుల పేరుతో అన్ని వర్గాలను తమ అధీనంలోకి తెచ్చుకుంటున్నారని విమర్శించారు. నయీం కేసుతో పాటు నీ కుమారుడు కేటీఆర్ నియోజకవర్గంలో దళితులపై దాడులు జరగడం, నీ పాలన తీరును బయట పెడుతుందని మాజీ మంత్రి ఘాటుగా విమర్శించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు బేడీలు వేసి చరిత్ర సృష్టించిందని ఆరోపించారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రె స్ పార్టీని కేసీఆర్ విమర్శించడం మానుకోవాలని హెచ్చరించారు. అనంతరం అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ... మంత్రి కేటీఆర్‌కు పార్లమెంట్ మాజీ స్పీకర్ మీరాకుమార్‌ను విమర్శించే స్థాయి లేదన్నారు. తాను అడిగే ఐదు ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 100శాతం రుణమాఫీ జరిగిందా, ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు 6లక్షల ఎక్స్‌గ్రేషియా అందిస్తున్నారా, పంట నష్ట పరిహారం అందించారా, 2018 ఖరీఫ్ నాటికి రైతులకు ఎరువులకు ఇచ్చే రూ.4వేలను ఈ 2017 ఖరీఫ్, రబీకి సైతం వర్తింపజేయాలని, సన్న, చిన్న కారు రైతులకే ఇస్తామన్న విధానాన్ని ఎత్తివేసి రైతులందరికి ఇవ్వాలన్నారు. రూ.28.05 6కోట్లతో 4కోట్ల 28 లక్షల గొర్లను కుర్మ యాదవులకు అందించాలని డిమాండ్ చేశారు. వీటిని అమలు చేసే దమ్ము ప్రభుత్వానికి ఉంటే తెలుపాలన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నేతలు గోపి, రాజా తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్

ఆంధ్రజ్యోతి
జోగులాంబ గద్వాల
5
శుక్రవారం 4 ఆగస్టు 2017
● గద్వాల ● గట్టు ● ధరూర్ ● మల్దకల్ ● కేటీదొడ్డి

'ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ కళాశాలలు'

ఆత్మకూర్: ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ కళాశాలలు ముందుకు వెళ్లాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సింహ్మాయ్య పేర్కొన్నా రు. గురువారం ఆత్మకూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల హాజరుశాతం, రికార్డు నిర్వహణ, ప్రాక్టికల్ గదితో పాటు తరగతి గదిలో విద్యార్థులకు పలు అం శాలపై ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా విద్యార్థులు చదివితే మంచి ఫలితాలు వస్తాయన్నా రు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేశ్వర్‌రావు, బాగ్యవర్దన్, టీజే విశ్వేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మూఢనమ్మకాలపై ఇంద్రజాల ప్రదర్శన



ఇంద్రజాల ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

మల్దకల్: మండల పరిధిలోని పావనంపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో గురువారం మూఢనమ్మకాలపై ఇంద్రజాల ప్రదర్శన నిర్వహించారు. గద్వాలకు చెందిన ఇంద్రజాల ప్రదర్శకుడు శంకర్ పలు కార్యక్రమాలను విద్యార్థులకు చూపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖాధికారి స్వామి మాట్లాడుతూ వైజ్ఞానిక రంగంలో ప్రపంచం జెట్ వేగంతో ప్రయాణిస్తున్న ఈ కాలంలో ఇంకా మూఢనమ్మకాలు కొనసాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మరిడి శ్రీకాంత్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరు లు పాల్గొన్నారు.

ఇంటింటికీ మొక్కల పంపిణీ



మొక్కలు పంపిణీ చేస్తున్న దృశ్యం

కేటిదొడ్డి: మండల కేంద్రమైన కాలూర్‌తిమ్మన్‌దొడ్డిలో గురువారం హరితహారంలో భాగంగా గ్రామసర్పంచ్X ఉరుకుందు, పంచాయతీ కార్యదర్శి మస్తాన్, ఫీల్డ్ అసిస్టెంట్ వీరన్న ఇంటింటికి మామిడి,వేప, కానుగ మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటికి కంచెను ఏర్పాటు చేసి రక్షించాలని కోరారు. గ్రామంలో శుక్రవారం కూడా మొక్కల పంపిణీ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు , మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఎండుముఖం పట్టిన పంటలు



పాత పాలెంలో సాగు అవుతున్న పత్తి పంట

కేటిదొడ్డి: మండలంలోని అనేక గ్రామాల శివారులలో వర్షాలు లేక పంటలు వాడుముఖం పట్టాయి. ఖరీఫ్ సీజన్‌లో వేసుకున్న పంటలు వర్షం కోసం ఎదురుచూసే పరిస్థితి ఎదురైంది. మండల వ్యాప్తంగా 700 గొర్రు వరి, 3 వేల ఎకరాల్లో కందులు, మరో 4వేల ఎకరాల్లో పత్తి సాగు చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారుల గుర్తించారు. మూడేళ్ళుగా సరియైన వర్షాలు లేక పంట నష్టానికి గురైన రైతులు ఈ సారి ఆరంభంలో కురిసిన జోరు వానలతో ఎక్కువ శాతం విత్తన సాగు చేయగా వానలు రాకపోవడం, వారిని కలవరానికి గురిచేశాయన్నారు. రెండు రోజులుగా అక్కడక్కడ ఒక మోస్తారు గా వర్షాలు కురుస్తుండటంతో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి.

6న కులాంతర వివాహితుల సమ్మేళనం

ఆత్మకూర్: ఈనెల 6న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థాయి కులాంతర, మతాంతర వివాహితుల సమ్మేళనం ఆత్మకూర్ మార్కెట్ యార్డు ఆవరణలో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం నాయకులు పి. అరుణ్‌కుమార్, శ్రీనివాసులు, ప్రసాద్‌లు తెలిపారు. ఉమ్మడి జిల్లా లో ఉన్న కులాంతర, మతాంతర వివాహితులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

అటకెక్కిన కంప్యూటర్ విద్య

- పాఠశాలల్లో నిరుపయోగంగా కంప్యూటర్లు
- ఇబ్బందుల్లో విద్యార్థులు
- పట్టించుకోని అధికారులు



మాచర్ల పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న కంప్యూటర్‌లు

గట్టు: ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ విద్య మున్నాళ్ల ముచ్చటగానే మిగిలింది. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అందించేందుకు ప్రభుత్వం పాఠశాలల్లో కంప్యూటర్ విద్యను ప్రవేశపెట్టారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు రూ.6లక్షల విలువైన కంప్యూటర్లను ఆయా పాఠశాలలకు ప్రభుత్వం అందజేసింది. విద్యార్థులకు ఉపయోగపడాల్సిన కంప్యూటర్‌లు పాఠశాలల్లో నిరుపయోగంగా మారాయి. కంప్యూటర్ విద్యను నేర్పడానికి కావాల్సిన శిక్షకులను నియమించకపోవడంతో కంప్యూటర్ విద్య అటకెక్కింది. కంప్యూటర్ విద్యను నేర్పే బాధ్యతలు ఉపాధ్యాయులకే అప్పగించడంతో వారు బోధనపై దృష్టి సారించ కలేకపోతున్నారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు రాణించాలని 2008 లో కేంద్ర ప్రభుత్వం కంప్యూటర్ విద్యను ప్రవేశపెట్టింది. కానీ శిక్షకులు లేకపోవడంతో ప్రభుత్వ ఆశయం నీరుగారుతోంది.

నిరుపయోగంగా కంప్యూటర్లు

మండలాల్లోని పలు పాఠశాలలకు ప్రభుత్వం కంప్యూటర్లను అందజేసింది. కంప్యూటర్స్‌తో పాటు అందుకు సంబంధించిన పుస్తకాలను కూడా ఇచ్చారు. కానీ ఆ దిశగా కంప్యూటర్లు ఉపయోగపడటం లేదు. దీంతో విద్యార్థుల ఆశలు అడియాశలయ్యాయి.

అధికారులు చర్యలు తీసుకోవాలి

ఆయా పాఠశాలల్లో నిరుపయోగంగా ఉన్న కంప్యూటర్లను ఉపయోగంలోకి తీసుకురావడానికి విద్యాశాఖ అధికారులు ప్రత్యేక చొరవచూపాలని విద్యార్థులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. కేవలం శిక్షకులను నియామకంచేపట్టకపోవడం వల్లే కంప్యూటర్ విద్యకు దూరం కావల్సి వస్తుందని విద్యార్థులు విచారం వ్యక్తం చేస్తున్నారు. దీంతో విలువైన కంప్యూటర్‌లు పాడైపోతున్నాయని అన్నారు. విద్యాశాఖ అధికారులు స్పందించి శిక్షకులను నియమించాలని కోరుతున్నారు.

శిక్షకుల నియామకం చేపట్టలేదు

ఆయా పాఠశాలల్లో కంప్యూటర్‌లు ఉన్నాయి. కానీ వాటిని విద్యార్థులకు నేర్పడానికి శిక్షకులు లేరు. శిక్షకులలను తీసుకోవడానికి ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేవు. ఒక వేళ తీసుకోమని జిల్లా అధికారులు నుండి ఆదేశాలు వస్తే శిక్షకులను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటాము.

ఎంఈఓ కొండారెడ్డి

ఇంటర్వ్యూ

మెనూ ప్రకారమే
విద్యార్థులకు భోజనం

వార్డెన్ సుధీర్ గౌడ్



గట్టు : ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థులకు మెనూలో పొందుపరచిన విధంగా భోజనం అందిస్తున్నామని గట్టు, ఎస్సీ హాస్టల్ వార్డెన్ సుధీర్‌గౌడ్ పేర్కొన్నారు. విద్యార్థులకు సరఫరా చేస్తున్న సన్నబియ్యంతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఇస్తున్నామని ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారా?

నాణ్యతలో రాజీపడే ప్రసక్తే లేదు. ప్రభుత్వం ఆదేశానుసారం సన్నబియ్యంతో భోజనం అందిస్తున్నాం.

హాస్టల్ విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారా ?

విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం.

ప్రభుత్వం నుండి విద్యార్థులకు బుక్స్ అందాయా ?

ప్రభుత్వం నుండి మంజూరైన బుక్స్, నోట్‌బుక్‌లను ఇప్పటికే విద్యార్థులకు అందజేశాం.

హాస్టల్‌లో నీటి కొరత ఉందా?

కొంతమేర హాస్టల్‌లో నీటి సమస్య ఉంది. అయినప్పటికీ విద్యార్థులకు లోటు రాకుండా తగిన చర్యలు తీసుకుని నీటిని అందిస్తున్నాం. విద్యార్థులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వారికి క్రమశిక్షణ నేర్పుతున్నాం.

విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట

నియోజకవర్గ ఇ౯X చార్జి కృష్ణమోహన్‌రెడ్డి



సైకిళ్లను పంపిణీ చేస్తున్న కృష్ణమోహన్‌రెడ్డి

ధరూరు: రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేసిందని తెరాసా నియోజకవర్గ ఇ౯X చార్జి కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. గురువారం ధరూరు, ఉప్పేరులో విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం 501 గురుకులాల పాఠశాలలను ప్రారంభించిందని అన్నారు. గద్వాల జిల్లాకు 6గురుకులాలను మంజూరు చేసిందన్నారు. ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం 80వేల రుపాయల ఖర్చు పెడుతుందన్నారు. ప్రభుత్వం జిల్లాపరిషత్ పాఠశాలలో, గురుకులాలు, మోడల్ పాఠశాలల్లో నాణ్యతతో కూడిన విద్యను అందించేందుకు డిజిటల్ తరగతులను ప్రారంభిస్తుందన్నారు. దూరప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని గ్రహించి విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధరూరు గ్రామ సర్పంచు శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీపద్మావెంకటేశ్వర్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ సీసల వెంకట్‌రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కేటిదొడ్డి మండల గౌడ కమిటీ ఎన్నిక



నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం

కేటిదొడ్డి: మండల కేంద్రంలో గురువారం తెలుగునాడు కల్లుగీతా కార్మికసంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. గజేంద్రగౌడ్ ఆధ్వర్యంలో కేటిదొడ్డి మండల గౌడ కమిటీ నియామకం జరిగింది. మండల అధ్యక్షుడిగా కుచినెర్ల శివప్రసాద్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా చిన్నరామన్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా డాబా శ్రీనివాస్‌గౌడ్, కార్యనిర్వహక కార్యదర్శిగా బసవరాజుగౌడ్, కార్యదర్శులుగా దేవేంద్రగౌడ్, నాగరాజు, ప్రచార కార్యదర్శిగా హోటల్ నర్సింహులుగౌడ్, కోశాధికారి మునిస్వామిగౌడ్‌తో పాటు మిగతా కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ప్రవీణ్‌గౌడ్, టీడీపీ మండల పార్టీ ఉపాధ్యక్షులు సూర్యకాంత్‌రెడ్డి, గౌడ కులస్తులు పాల్గొన్నారు.

అమరనాథున్ని దర్శించుకున్న భక్తులకు సన్మానం

కొత్తకోట: అమరనాథున్ని దర్శించుకున్న భక్తులకు గురువారం సంకల్ప సిద్ధి సాయినాథ ఆలయంలో ఘనంగా సన్మానించారు. ఎంపీపీ గుంతమౌనిక, మల్లేష్, బక్షిప్రసన్న, శ్రీధర్‌రావు, బీమా చంద్రకాంత్, గుంత ఆంజనేయులు, గుంత ప్రకాష్, గుంత శ్రీనివాస్, అర్థం దశరథం, పాలెం నరేందర్‌రెడ్డి దంపతులను ఆలయ కమిటీ సభ్యులు రాజయ్య, మేస్త్రీ శ్రీనివాసులు, విశ్వనాథం, గంగాధర్ శాలువాలతో సన్మానించారు.

కిశోర బాలికలు
పౌష్టికాహారం తీసుకోవాలి

మదనాపురం: కిశోర బాలికలు పౌష్టికాహారం తీసుకుంటేనే ఆ రోగ్యంగా, దృడంగా ఉంటారని శ్రామిక కేంద్రం సభ్యుడు మస్తాన య్య అన్నారు. గురువారం మండలంలోని కొన్నూర్ పాఠశాలలో బాలబాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బాలబాలికలు తవ్వక చదవాలని అన్నారు. చదునే ఆయుధంగా మార్చుకొని సమాజంలో జీవించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల జీహెచ్‌ఎం కురుమూర్తి, ఏఎన్ ఎం నిర్మల, అంగన్‌వాడీ కార్యకర్తలు శారద, విజయలక్ష్మి, ఎస్‌వీకే సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆశ కార్యకర్తలకు వేతనాన్ని అమలు చేయాలి

కొత్తకోట: ఆశ కార్యకర్తలకు సీఎం కేసీఆర్ ఇచ్చిన ఆరు వేల వేతనాన్ని అమలు చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు భాగ్యమ్మ కోరారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా నాయకులు బొబ్బిలి నిక్సన్, మండల యూనియన్ అధ్యక్షులు మంజుల ఉన్నారు

వంట గ్యాస్ సమాచారం

శ్రీనివాస గ్యాస్ ఏజెన్సీ సమాచార ఫోన్ నెంబర్లు 08546278365, 9515641645, 7013959880

వంట గ్యాస్ సిలిండర్ ఆన్‌లైన్ బుకింగ్ కోసం 9666023456

సినిమా గైడ్



భువనేశ్వర్	- గౌతమ్‌నంద
శివసాయి	- ఫిదా
మాధవ్	- నయాంభాయ్

కూరగాయల ధరలు



టమాట	80	చిక్కుడు	60
వంకాయ	60	ఉల్లి	20
కాకర	60	బీన్స్	80
బెండ	40	బీట్‌రూట్	60
దొండ	40	పచ్చిమిర్చి	80
ఆలు	30	క్యారెట్	80
క్యాబేజీ	30	ముల్లంగి	40
కాలీఫ్లవర్	40	చిలగడదుంప	40
గోరుచిక్కుడు	40	దోసకాయ	30

ఏం కొనేటట్టు లేదు..
ఏం తినేటట్టు లేదు

- ఆకాశాన్నంటుతున్న కూరగాయల ధరలు
- రూ. 120 పలుకుతున్న పచ్చిమిర్చి, రూ.80కి తగ్గని టమాట
- మిగతావి సైతం రూ. 50కి పైమాటే..
- కొనాలంటే జంకుతున్న పేదలు, సామాన్యులు



వడ్డేపల్లి మార్కెట్‌లో విక్రయానికి సిద్ధంగా ఉన్న కూరగాయలు

వడ్డేపల్లి: జగత కొద్ది రోజులుగా కూరగాయలు భగ్గుమంటున్నాయి. ఏది కొనాలన్నా సామాన్యులు, పేదలు జంకుతున్నారు. ఏ కూరగాయ ముట్టుకున్నా జేబుకు చిల్లు పడే పరిస్థితి నెలకొంది. మార్కెట్‌కు రూ.500 తీసుకెళితే కనీసం చేతి సంచి సగభాగానికి కూడా కూరగాయలు రావడం లేదు. దీంతో సామాన్యులు వాటిని కొనడమే మానేశారు. విధిలేని పరిస్థితిల్లో కొనాల్సి వచ్చినా కేజీ అవసరమయ్యే చోట అరకిలో, పావుకిలోతో సర్దుకుంటున్నారు. కొందరైతే వాటిని కూడా కొనలేక పచ్చడి మెతుకులతో బతుకీడుస్తున్నారు. 20 రోజుల క్రితం వరకు కూరగాయలు తక్కువ ధరలో ఉండటంలో గిట్టుబాటు ధరలేక రైతులు అల్లాడిపోయారు. ఇప్పుడేమో పరిస్థితి భిన్నంగా ఉంది. నెలరోజుల క్రితం కిలో టమాట ధర రూ. 15 నుంచి రూ.20వరకు ఉండేది. అదే ప్రస్తుతం రూ. 80 నుంచి రూ.100 వరకు పలుకుతోంది. అదే విధంగా పచ్చిమిర్చి ఏకంగా రూ. 120 కిలో ఉంది. ఇక బంగాళాదుంప, బీరకాయలు, కాకరకాయలు, క్యారెట్, బీట్‌రూట్ ఇలా అన్ని రకాల కూరగాయల ధరలు అలాగే మండిపోతున్నాయి. ఏది కొన్నా రూ. 50లకు పైమాటే. దీంతో దీంతో పేద, మధ్యతరగతి ప్రజలు రోజంతా సంపాదించిన డబ్బులతో కూరగాయలు కూడా కొనలేని దుస్థితి నెలకొంది. ప్రస్తుతం కరువుతో పనుల్లేక ఖాళీగా ఉన్నామని, ఇలాంటి స్థితిలో కూరగాయలు ధరలు ఆకాశాన్నంటుతున్నాయని పలువురు వాపోతున్నారు. పెరిగిన ధరలతో ఏమీ కొనలేని దుస్థితి నెలకొందని అంటున్నారు. అత్యవసరమైతే కిలో కొనేచోట అరకిలో.. కొంటున్నామని, కొందరైతే అవి కూడా కొనలేక పచ్చడి మెతుకులనే తింటున్నారని ఆవేదన చెందుతున్నారు. ఈ పరిస్థితిల్లో ఏదేని పండుగొచ్చినా.. బంధువులొచ్చి భయపడే పరిస్థితి నెలకొందని అంటున్నారు.

తగ్గిన కూరగాయల సాగు.. :

నియోజకవర్గంలోని 105 పంచాయతీల పరిధిలో ప్రతి వారం 50కి పైగా గ్రామాల్లో సంతలు నిర్వహిస్తున్నారు. ఇక్కడికి తాజా కూరగాయలు పెద్దఎత్తున వచ్చేవి. అయితే ప్రస్తుతం వాటి సాగా తగ్గింది. దీంతో అంతంత మాత్రంగా వస్తున్నాయి. పైగా వాటి ధర భరించలేనంతగా ఉంది. ముఖ్యంగా వడ్డేపల్లి, రాజోలి, అలంపూర్, మానవపాడు, అయిజ మండలాల్లో అధికంగా ఉండే కూరగాయల సాగు ప్రస్తుతం చాలా తక్కువగా ఉందని, దీనివల్ల డిమాండ్ ఏర్పడి వాటి ధరలు పెరిగాయని పలువురు అంటున్నారు. పలు కారణాలతో తగ్గిన కూరగాయల సాగును వ్యవసాయాధికారులు, ఉధ్యానవన శాఖ అధికారులు చర్యలు చేపట్టి వాటి సాగు పెరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పచ్చళ్లతో తింటున్నాం..



పెరిగిన ధరలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం రైతుల నుంచి స్వయంగా కూరగాయలను కొనుగోలు చేసి సామాన్యునికి తక్కువ ధరలతో విక్రయించాలి. ప్రస్తుతం ధరలకు కూరగాయలు తినకుండా పచ్చళ్లతో సర్దుకుంటున్నాం.

-సరోజ, వడ్డేపల్లి

భరించలేకున్నాం..



కూరగాయల ధరలు పెరుగుదలతో ఖర్చు పెరిగింది. దీంతో ఇబ్బందిగా ఉంది. ఏకూరగాయ ముట్టుకున్నా రూ.50కి పైమాటే ఉంది. దీంతో మార్కెట్‌కు రూ. 200లు తీసుకెళ్లినా రెండురోజులకు సరిపడా కూరగాయలు రావడం లేదు.

-శశికళ, కోయిల్ దిన్నె

ధరలు నియంత్రించాలి



పెరిగిన కూరగాయల ధరలతో పేదలు ఇబ్బంది పడుతున్నారు. వాటిని కొనలేక రోజు ఆకుకూరలు, పచ్చళ్లతో తినాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం స్పందించి కూరగాయల ధరలను నియంత్రించాలి.

- సునీత, వడ్డేపల్లి

● ఇంటర్వ్యూ

శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం

● మహేందర్, ఎస్ఐ, ఉండవల్లి



వడ్డేపల్లి: మండలంలో శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తున్నామని, ప్రజలకు ఎక్కడ ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే స్పందించి పరిష్కరిస్తున్నామని ఎస్ఐ మహేందర్ తెలిపారు. ఆయన్ను ఆంధ్రజ్యోతి గురువారం పలకరించగా పలు విషయాలు వెల్లడించారు.

ఆంధ్రజ్యోతి: ట్రాఫిక్ నిబంధనలు ఎలా అమలు చేస్తున్నారు.?

ఎస్ఐ: ఈ ప్రాంతంలో ఎక్కువశాతం రోడ్డు ప్రమాదాలు, చోరీలు జరుగుతున్నాయి. వాటి నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. అలాగే ఆటోడ్రైవర్లకు సలహాలు, సూచనలు ఇస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: పోకిరీల ఆగడాలపై ఎలా స్పందిస్తున్నారు.?

ఎస్ఐ: ఉదయం, సాయంకాలం కాలేజీ వదిలేటప్పుడు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాం. షీటీం ద్వారా విద్యార్థినులకు ఆకతాయిల భారి నుంచి ఎలా రక్షణ పొందాలో అవగాహన కల్పిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: పైఅధికారుల సహకారం ఎలా ఉంది?

ఎస్ఐ: విధుల పరంగా కొన్ని ఇబ్బందు ఉంటాయి. కానీ పైఅధికారుల సహకారం ఉండటం వల్ల బాద్యతలు సక్రమంగా నిర్వహిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: మండలంలో శాంతిభద్రతలు ఎలా ఉన్నాయి?

ఎస్ఐ: శాంతిభద్రతలను కాపాడడమే ధ్యేయంగా పని చేస్తున్నాం. ముఖ్యంగా గ్రామాల్లో కూడా ఎక్కడా అసాంఘిక కార్యక్రమాలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బందితో కిలిసి చర్యలు తీసుకుంటున్నాం.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

ఉండవల్లి : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని మండలకేంద్రంలోని జెడ్పీ హెచ్X ఎస్ హెచ్ఎం రామలక్ష్మారెడ్డి సూచించారు. పాఠశాలలో గురువారం మండల స్థాయి స్కూల్‌గేమ్స్ జట్ల ఎంపికకై జరుగుతున్న పోటీల్లో ఆయన మాట్లాడారు. విద్యార్థులు ఆటల్లోను రాణించాలని మానసికంగా ఉల్లాసంగా ఉంటారని తెలిపారు. అనంతరం మండలంలోని తక్కశిల, బొంకూరు, బైరాపురం, పుల్లూరు, అలంపూర్ చౌరస్తాలలోని పాఠశాలలతో పాటు స్థానిక జడ్పీహెచ్ఎస్ విద్యార్థులతో మండల స్థాయి అండర్ -14,అండర్ -17 విభాగాలలో కబడ్డీ, వాలీబాల్ , ఖోఖో ఆటలకు జట్లను ఎంపిక చేశారు. ఫిజికల్‌డైరెక్టర్ భరత్‌కుమార్, శైలజ, చెన్నరాయుడు, రాము, రోహన్, పర్యవేక్షకులు ఎంపిక నిర్వహించారు.

టీఆర్‌ఎస్ సభ్యత్వ నమోదు

అలంపూర్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం టీఆర్‌ఎస్ సభ్యత్వ నమోదును ప్రారంభించారు. మాజీ ఎంపీ మందజగన్నాథం, అలంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, టీఆర్‌ఎస్వీ జిల్లా కోఆర్డీ నేటర్ పల్లయ్య, నియోజక వర్గ ఇన్‌చార్జి శ్రీనాథ్ ఆద్వర్యంలో ఈ కార్యక్రమం సాగింది. కార్యక్రమములో పలువురు నాయకులు పాల్గొని ఇంటింటా తిరిగి సభ్యత్వా లు చేశారు.

టేకు మొక్కల పెంపకంపై అవగాహన

అయిజ: టేకు మొక్కల పెంపకంపై అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. మండలకేంద్రంలో గురువారం జిల్లా సోషల్ వేల్ఫేర్ అధికారి రాములు ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు తమ పొలం గట్లపై టేకు మొక్కలు నాటుకోవాలని చెప్పారు. వాటిని నాటుకుంటే పంటలకు ఎలాంటి ఇబ్బందులు, నష్టం ఉండదని వివరించారు. ఏపీఎం కోటీశ్వరీ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి దేవన్న, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

ఇటిక్యాలరూరల్ : ప్రతి ఒక్కరూ తమతమ ఇంటి పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటి సంరక్షించాలని ఎంపీడీఓ రామమహేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలో మునగాల గ్రామంలో గురువారం ఆయన గ్రామస్థులతో హరితహారంపై సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ముఖ్యంగా రైతులు తమ పంటపొలాల్లో గట్లుపై టేకు మొక్కలను నాటాలని చెప్పారు. అలాగే గ్రామంలో నిర్దేశించిన మొక్కలు నాటడమే కాక వాటిని సంరక్షించేందుకు గ్రామస్థులు సమన్వయంతో ముందు కెళ్లాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచX రామన్ గౌడ్, ఉపసర్పంచX లక్ష్మీనారాయణ రెడ్డి, ఎస్ఐ జగదీష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

కళాశాల భవనాల నిర్మాణం పరిశీలన

వడ్డేపల్లి: మండలకేంద్రమైన వడ్డేపల్లి, శాంతినగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల భవనాలను ఎమ్మెల్యే సంపత్‌కుమార్ గురువారం పరిశీలించారు. పనులు మందకొడిగా జరుగుతుండడంతో అధికారులపై మండిపడ్డారు. పనులు త్వరగా పూర్తికాకపోతే చర్య లు తప్పవని హెచ్చరించారు. భవనాలు పూర్తికాకపోవటం తో విద్యార్థులు ఇరుకు గదుల్లో ఇబ్బందులు పడుతున్నారన్నారు. సాధ్యమైనంత త్వరలో పూర్తిచేయాలని చెప్పారు. రూ.2.25 కోట్లతో డిగ్రీ కళాశాల, రూ.7.85కోట్లతో పాలిటెక్నికల్ కళాశాల భవనాల నిర్మాణం జరుగుతోందని ఈ సందర్భంగా చెప్పారు. అలాగే రాజోలి మండలానికి కేజీబీవీ కొరకు రూ. 2.75కోట్లు నిధులు మంజూరైనట్లు తెలిపారు అదేవిధంగా వడ్డేపల్లి కేజీబీవీ అదనపు గదుల నిర్మాణం కోసం రూ.1.50కోట్లు, ఉండవెల్లి మండల ఎమ్మార్సీ కొరకు రూ.31లక్షలు, రాజోళిమండల ఎమ్మార్సీ భవనం కోసం రూ.31లక్షలు మంజూరైట్లు వివరించారు. కొత్త భవనాల నిర్మాణం కోసం 15రోజులలో టెండర్లు పిలుస్తారని ఎమ్మెల్యే చెప్పారు.



కళాశాల భవన నిర్మాణ పనుల్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సంపతX కుమార్

ప్రభుత్వాస్పత్రి తనిఖీ

వడ్డేపల్లి: మండలకేంద్రంలోని పీహెచX సీని ఎమ్మెల్యే సంపత్‌కుమారు గురువారం సందర్శంచారు. ఈ సందర్భంగా అక్కడి రికార్డులను పరిశీలించి గైర్హాజరైన సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బంది సమయానికి రాకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 4, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బోధన, రవాణా రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సాంకేతిక కోర్సుల్లో చేరేందుకు చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కీలక సమాచారం అందుకుంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఇంటికి అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం కలవరపెడుతుంది.

మిథునరాశి:(మే21-జూన్21): జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు, సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. భాగస్వామ్యాలు లాభిస్తాయి. విలువైన డాక్యుమెంట్లు కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, సేవల రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలున్నాయి.

సింహరాశి:(జూలై 24-ఆగస్టు23): విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): ఎంతో కాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఇంట్లో వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. కుటుంబ వ్యవహారాల కారణంగా అ శాంతికి గురవుతారు

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యార్థులకు శుభప్రదం. విలువైన పత్రాలు అందుకుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. రవాణా, బోధన రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. అదనపు ఆదాయం సమకూర్చుకుంటారు. బ్యాంకులు, చిట్‌ఫండ్‌ల రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. కొత్త వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయగలుగుతారు. కళలు, సాహిత్యం, బోధన రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): పైచదువులు, విదేశీ ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రుణాలు మంజూరవుతాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. గతం గుర్తు చేసుకుంటారు. ఆరోగ్యం మందగించే అవకాశం ఉంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వేడుకల్లో బంధుమిత్రులను కలుసుకుంటారు. షాపింగ్‌కు అనుకూలం. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తి, వ్యాపారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పెద్దల ఆరోగ్యం కొంత కలవరపెడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

కేసీఆర్ వైఫల్యాన్ని ఎండగడదాం

● ఖైరతాబాద్ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ● బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశంలో పిలుపు

ఖిల్లాఘనపురం: సీఎం కేసీఆర్ వైఫల్యాలను ప్రజల్లో ఎండగడదామని ఖైరతాబాద్ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక పద్మశాలి కల్యాణ మండపంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు అయ్యగారి ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్యఅథితిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రం 106రకాల పథకాలను అమలులోకి తెస్తే వాటిని తామే చేస్తున్నట్లుగా టీఆర్‌ఎస్ నాయకులు చెప్పుకుంటూ ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను పార్టీ నాయకులు తీసుకోవాల న్నారు. రుణమాఫీ ఏకకాలంలో చేయకపోవడంతో రైతులు అప్పులు తీర్చలేని పరిస్థితిలో ఉన్నారని చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి లక్ష ఎకరాలకు సాగునీరు, డబుల్ బెడ్‌రూం ఇళ్ల ఇలా కేసీఆర్ అన్నిహామీలు మాటలకే పరిమితం అయినట్లు చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో 12వందల మరణిస్తే 400 మంది విద్యార్థులకు పరిహారం ఇచ్చి చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు. రాబోయే రోజుల్లో గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు బీజేపీ జెండా ఎగరాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జాతీయ బీజేపీ కార్యవర్గ సభ్యులు రజిని, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి నర్సింగ్ రావు, కృష్ణ, సబిరెడ్డి వెంకట్‌రెడ్డి, రాజవర్దన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగభూషణంగౌడ్, నారాయణ, మహిళ జిల్లా అధ్యక్షురాలు, కౌన్సిలర్లు, ఇతర మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఖైరతాబాద్ ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి

నమ్మకద్రోహి కేసీఆర్

● పీసీసీ ఉపాధ్యక్షుడు, మల్లురవి

బాలానగర్: తెలంగాణ ప్రజల చిరకాల వాంచను మన్నించి ప్రత్యేక ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీపై కృతజ్ఞత భావం లేకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ లేనిపోని విమర్శలు చేస్తున్నారని పీసీసీ ఉపాధ్యక్షుడు, అధికార ప్రతినిధి మల్లురవి మండిపడ్డారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం ఏర్పాటుకు అన్ని విధాలుగా సహకరించి రాష్ట్రం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులను పిశాచాలు అని విమర్శించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్రం ఏర్పడితే తాను సీఎంగా ఉండనని దళితున్ని సీఎంగా చేసి తాను తెలంగాణకు కాపలాకుక్కలా ఉంటానని పలుమార్లు ప్రకటించి చివరకు దళితులకు ద్రోహం చేసి ఆడినమాట తప్పిన అబద్ధాల కోరన్నారు. ప్రాజెక్టుల నిర్మాణానికి, అభివృద్ధి పనులకు కాంగ్రెస్ నాయకులు కోర్టుల్లో కేసు వేసి అడ్డుతగులుతున్నారని పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. ఉదండపూర్ ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం కోసం పోరాటం చేస్తున్నామని, వారికి అండగా ప్రతిపక్షాలు ఉండడం కనీస ధర్మమన్నారు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ సభ్యుల నియంతల పాలన సాగుతున్నదని పోలీసులు వారికి వంతపాడడం తగదని అన్నారు.

అపుడు ఉమ్మడి పాలకులు
ఇప్పుడు టీఆర్ఎస్సోళ్లు

● సమాంతర కాల్వలకు నీటి విడుదలపై ఆగ్రహం
● నెట్టెంపాడుకు నీరు వదలండి
● గద్వాల ఎమ్మెల్యే డీకే అరుణ

